MARXIST TATVASASTRAM
Study Notes

Ankalla Prudhvi Raj

మార్క్సిస్టు తత్వశాస్త్రం

స్టడీ నోట్స్

అంకాళ్ళ పృథ్వీరాజ్

అం. పృథ్వీరాజ్

BA LLB

మార్క్సిస్టు తత్వశాస్త్రం

స్టడీ నోట్స్

అంకాళ్ళ పృథ్వీరాజ్

MARXIST TATVASASTRAM
Study Notes

Ankalla Prudhvi Raj

First Edition : Feb 2016

Copies : 500

Price : 25/-

For Copies :
Spiral Study Circle Publications
Hyderabad.
Cell : 8333073156

DTP & Layout :
Ankush, Hyderabad.

Printing :
Karshak art Printers
Vidyanagar, Hyderabad.

మార్క్సిస్టు తత్వ శాస్త్రం

చాప్టర్ - 1

అర్థం చేసుకోవడం - అవగాహన


★ భావోద్రేకంగా అర్థం చేసుకోవడం


★ శాస్త్రీయంగా అర్థం చేసుకోవడం

★ విమర్శనాత్మకంగా అర్థం చేసుకోవడం

★ శాస్త్రీయ విమర్శగా అర్థం చేసుకోవడం

చార్ట్ - 1
అర్థం చేసుకోవడం






(బి) శాస్త్రీయంగా అర్థం చేసుకోవడం — సూత్రాలు / దృష్టి — బహిర్గతం

(సి) విమర్శణాత్మకంగా అర్థంచేసుకోవడం — ద్వంద్వం / మార్పు — అంతర్గతం

(డి) శాస్త్రీయ విమర్శణగా అర్థచేసుకోవడం



1. విమర్శణ: విరుద్ధాంశాలను గుర్తించడం విమర్శణ మాత్రమే వస్తువు యొక్క స్వభావాన్ని సరైన రీతిలో అర్థం చేసుకుంటుంది. విమర్శణ అనే భావన ప్రకృతి కల్పించే సూత్రం.

ఈ విమర్శణా పద్ధతి పాదార్థిక ఆలోచనకు దారి తీస్తుంది.

(ఎ) పాదార్థిక ఆలోచన	(బి) జడ తర్కిక ఆలోచన
1. పదార్థం మానవుని మెదడులో ప్రతి బింబం అవ్వడం. పదార్థం యొక్క అంతర్గత చలన సూత్రాలను గుర్తించడం.	1. భావన యొక్క వేరొక రూపంగా పదార్థం ఉండటం.
2. పదార్థం యొక్క రూపురేఖలను సరైన రీతిలో ప్రదర్శించడం.	2. భావననే పదార్థం యొక్క రూపును నిర్దేశించడం.
3. పదార్థం మరియు పాదార్థిక భావనకు సారూప్యత ఉండటం.	3. భావనకు పదార్థానికి సారూప్యత లేకపోవడం.

(బి) పదార్థం – ఆలోచన :


1. పదార్థం – ప్రకృతి, మనిషి, జీవి, అణువు, పరమాణువు అన్నీ పదార్థమే.

2. ఆలోచన – ప్రవర్తన నిర్దేశించే భావన, పదార్థం యొక్క పరిస్థితిని ప్రతిబింబించడంగా భావన ఉంటుంది.

(సి) పదార్థానికి – ఆలోచనకు మధ్య సంబంధం.

పదార్థం ఆలోచనను రేకెత్తిస్తుంది. ఆలోచన పదార్థాన్ని సరైన రీతిలో బహిరంగ పరుస్తుంది.

చార్ట్ – 2



పదార్థాన్ని ఆలోచన యొక్క అంతర్మధనంతో బయటపెట్టడం, గుర్తించడం.

(ఎ) పదార్థం ఆలోచనకు మూలం


(బి) పదార్థం యొక్క వైరుధ్యం ఆలోచన యొక్క వైరుధ్యానికి మూలం.

(సి) పదార్థం యొక్క చలనశీలత ఆలోచన యొక్క చలనశీలతకు మూలం.

మనిషి పదార్థాన్ని మొదట తన ఇంద్రియాలతో గ్రహించి అటు పిమ్మట ఆలోచన యొక్క అంతర్మధనంతో పదార్థం యొక్క సత్యాన్ని

బహిరంగ పరుస్తాడు.

3. చార్ట్




పదార్థాన్ని ఆలోచన గ్రహించే క్రమంలో మొదట జ్ఞానం భావోద్రేకంగా వ్యక్తమవచ్చు ఎందుకంటే అది పూర్తిగా మన దృష్టిలోకి వచ్చిన మొదటి విషయము లేక సంఘటన అవ్వడంతో అది భావోద్రేకంగా ఉంటుంది. ఆ తరువాత భావోద్రేకం నుంచి శాస్త్రీయ జ్ఞానంగా మారడానికి దాని కారకాలు వాటి స్థితిగతులు అర్థమవ్వడంతో మొదలవుతుంది. అయితే అంతమాత్రాన జ్ఞానం అర్థమవ్వదు. అది విమర్శణ స్థాయిలో పరిశీలన పెట్టడంతో ఆ విషయము లేదా సంఘటన యొక్క వైరుధ్య స్థానం, అది మార్పుకు లోనైనటువంటి పరిస్థితిని, ఇక పై అది మారే స్థితిని వివరించగలదు. అప్పుడే జ్ఞానం సంపూర్ణ మవ్వగలదు.

(ఎ) పదార్థం నుండి ఆలోచనకు మూలం ఆచరణ:

పదార్థం నుండే ఆలోచన వస్తుందని మనం గమనించాము అయితే పదార్థానికి ఆలోచనకు ఆచరణ కీలకపాత్ర పోషిస్తుంది. ఇంద్రియ జ్ఞానం కేవలం పదార్థం యొక్క రూపాన్ని గ్రహించడం వరకే పరిమితం అవుతుంది.. దీనికి మించి ఆలోచన రూపంలో పదార్థం యొక్క అంతస్సారం అవగాహన అవ్వాలంటే ఆచరణ అనే కీలక ఘట్టం ద్వారా ప్రక్రియ జరగాలి.

మానవుని ఆచరణ మానవుని కార్యకలాపాలతో ముడిపడి ఉంటుంది. మానవునికి కార్యకలాపాలు ఏమనగా (ఎ) శ్రమ సంబంధాలు (బి) వర్గ పోరాటాలు (సి) శాస్త్రీయ అవగాహన.

చార్ట్ - 4



(బి) ఆచరణకు - ఆలోచనకు మధ్య సంబంధం:

ఆచరణ అనే దాని నుండే భావన లేదా ఆలోచన అనే వ్యతిరేక వైరుధ్యం ఉనికిలోకి వస్తుంది. ఈ ఉనికికి ఆచరణకు మధ్య ఘర్షణ తీవ్రతని అనుసరించి నూతన మగు జ్ఞానం రావడం లేదా మొదటికి వెళ్ళిపోవటం జరుగుతుంది.


(సి) వస్తుగత ఆచరణ మరియు భావాత్మక ఆచరణ:

1. వస్తుగత ఆచరణ అనగా ఆచరణాత్మక ఆచరణ

2. భావాత్మక ఆచరణ అనగా కేవలం సైద్ధాంతిక ఆచరణ.

3. భావాత్మక ఆచరణ మళ్ళీ క్రియాశీల ఆచరణ మరియు నిష్క్రియాత్మక ఆచరణగా విభజితమవుతాయి.

చార్ట్ - 5



. క్రియాశీల ఆచరణ అనగా ఆచరణ నుండి భావజ్ఞానాన్ని పెంపొందించేది. నిష్క్రియాత్మకమైన ఆచరణ అనగా భావాత్మక ఆచరణపై ఆధారపడి లేదా లోబడినటువంటి ఆచరణగా ఉండటం.

చాప్టర్ - 2

1. మనిషి తన ఆచరణ నుండి తెలుసుకున్న చరిత్ర అనగా తను ఎదుర్కొన్న గందరగోళం, అస్పష్ట భావనలతో పాటుగా శాస్త్రీయంగా అర్థం చేసుకుంటున్న తీరును, మొత్తంగా శాస్త్రీయంగా మరియు ఊహాజనిత తత్వశాస్త్రంగా విభజించవచ్చును.

చార్ట్ - 6

తత్వశాస్త్రం
- శాస్త్రీయ
- ఉహాజనిత

మొత్తం తత్వశాస్త్ర చరిత్ర అంతా శాస్త్రీయతకు – ఊహాజనితానికి మధ్య జరుగుతున్న ఘర్షణ చరిత్ర.

మొట్టమొదట తత్వశాస్త్రం దృష్టి పెట్టిన అంశాలేమనగా

చార్ట్- 7

తత్వశాస్త్రం
- సత్యం
- కళలు
- రేఖాగణితం
- భౌతిక శాస్త్రం
- సంగీతం

- కట్టడాలు
- రాజ్యసంబంధాలు
- విశ్వము
- ఆత్మ

1. ఊహాజనిత తత్వ శాస్త్రం అనేది మొదటి నుండి ఊహాజనితంపై ఆధారపడి ఆలోచన, ఆత్మ, పరమాత్మ, విశ్వజనీన ఆలోచనా లేదా భావన అనే వాటిపైనే చరిత్ర ఉన్నదని గమనించింది. ఈ ప్రక్రియకు గతి తార్కిక జడతత్వం కూడా తోడై మానవ చరిత్రను శాస్త్రీయంగా అర్థం చేసుకోవడానికి ప్రాథమిక షరతుగా ముందుకు వచ్చింది.

చార్ట్- 8

ఊహాజనిత తత్వశాస్త్రం యొక్క అభివృద్ధిలో గమనించదగ్గ అంశాలు ఏమనగా ఊహాజనిత తత్వశాస్త్రం

గతితార్కిక జడతర్కం
1. ఆలోచన
2. ఆత్మ
3. విశ్వజనీన ఆలోచన
4. కాలం
5. స్థలం
6. విషయము
7. సేంద్రియం
8. అకర్బన

2. శాస్త్రీయతత్వశాస్త్రం అనేది మొదట ఉహాజనితంగా ప్రారంభమై

కార్యకారణాలు, వస్తుగత నియమాల వరకూ తెలుసుకోవడం జరిగింది. అయితే ఈ చారిత్రక మార్పులో గతితార్కిక చారిత్రక భౌతికవాదం అనే శాస్త్రీయత మరింత లోతైన అవగాహనను పెంపొందించే ప్రక్రియగా అవతరించి మునుముందుకు తీసుకుపోయింది.

చార్ట్- 9

శాస్త్రీయ తత్వశాస్త్రం

గతి తార్కిక చారిత్రక భౌతిక వాదం.

1. చలనం
2. మార్పు
3. అభావం
4. పదార్థం
5. కాలం
6. స్థలం
7. సేంద్రీయం
8. అకర్బన

1. ఊహాజనిత తత్వశాస్త్రంని గతితార్కిక స్థాయికి అభివృద్ధి పరచడంలో హేగెల్ ముఖ్యుడు.

2. ఊహాజనిత తత్వశాస్త్రంలో భౌతికవాద దృక్పధాన్ని వెలికి తీసినా వారు ఫ్యూయర్ బాఖ్.

3. హెగెల్ గతితార్కికం ఫ్యూయర్ బాఖ్ యొక్క భౌతిక వాదంని కలిపి గతి తార్కిక చారిత్రక భౌతికవాదం అనే శాస్త్రీయ తాత్వికతను మెరుగు పరిచినవారు. మార్క్స్ మరియు ఎంగెల్స్.

శాస్త్రీయ తత్వశాస్త్రంలోనే గతితార్కిక చారిత్రక భౌతికవాదం ఒక మైలు రాయి.

4. గతితార్కిక భౌతికవాదం యొక్క ముఖ్య లక్షణాలు ఏమనగా

(ఎ) వైరుధ్యం

(బి) పరిమాణాత్మక మార్పు నుండి గుణాత్మక మార్పుకు అభివృద్ధి చెందడం.

(సి) అభావం - అభావం చెందడం.

చార్ట్ - 10

గతితార్కిక చారిత్రక భౌతికవాదం

- వైరుధ్యం
- పరిమాణాత్మక మార్పు నుండి గుణాత్మక మార్పు
- అభావం - అభావం చెందడం

గతితార్కిక చారిత్రక భౌతికవాదం పదార్థాన్ని - ఆలోచనను విశ్లేషించే తీరు.

పదార్థం	ఆలోచన
(ఎ) పదార్థం వైరుధ్యంతో కూడుకుని ఉంటుంది.	(ఎ) ఆలోచన పదార్థం అంతస్సూత్రాన్ని ప్రతిబింబిస్తుంది
(బి) పదార్థం పరిమాణాత్మక మార్పు	(బి) ఆలోచనకు తెలివి,

నుండి గుణాత్మక మార్పుకు లోనవుతుంది.	జ్ఞాపకశక్తి ఉండటం.
(సి) పదార్థం అభావం - అభావం చెందుతుంది.	(సి) ఆలోచనకు తార్కికత అభిప్రాయం మరియు భ్రాంతి ఉంటుంది.

అదే విధంగా పదార్థం అంతర్గత స్వభావం, అస్థిత్వం, వాస్తవికత రూపం కలిగి ఉంటుంది.

ఆలోచన ప్రతిబింబించడం, భ్రాంతి, ఆకృతి, కాల స్థితి కలిగి ఉంటుంది.

(గతితార్కిక చారిత్రక భౌతిక వాదం యొక్క ముఖ్య సారాన్ని పరిశీలిద్దాం!)

<u>**వైరుధ్యం:**</u>

- రెండు విరుద్ధాంశాల ఘర్షణ నూతన రూపం అవిర్భావం.
- లీనం
- అన్వయం
- సామ్యత - అసామ్యత

1. రెండు విరుద్ధాల ఘర్షణ : ప్రపంచంలోని ప్రతీదీ దాని వ్యతిరేక తత్వం నుండే నిర్మితమవుతుంది. ఈ విధంగా ఏర్పడ్డ రెండు వ్యతిరేక తత్వాల మధ్య ఘర్షణ అనివార్యంగా నూతన తత్వానికి మారుతుంది. లేదా అంతరించి నూతన రూప తత్వంగా మారుతుంది. ఇలా మారే నూతన రూప తత్వం అనివార్యంగా దానికి విరుద్ధమైన తత్వాన్ని

నిర్మించుకుని ముందుకు సాగుతుంటుంది.

2. లీనం : వైరుధ్యంలో లీనం పాత్ర ముఖ్యము. రెండు విరుద్ధతల మధ్య సంవిధానాన్ని వ్యక్త పరిచే ప్రాధాన్యం కలిగినది. ఒక దానిలో ఒకటి లీనమవ్వకపోతే అనగా ఒక విరుద్ధంలోనించి రెండవది లీనమై లేకపోతే వైరుధ్యం యొక్క సారం లోపభుయిష్టమైనదిగా గమనించాలి.

3. అన్వయం: అన్వయం అనేది వివిధ విరుద్ధతలు కలిసి ఒక స్వభావాన్ని దాని అర్థాన్ని స్పష్టపరిచే అంశము.

4. సామ్యత - అసామ్యత : పోలిక - పోలిక లేనిది అనేవి వైరుధ్యం యొక్క ముఖ్య సారము. వైరుధ్యం యొక్క స్వభావాన్ని విరుద్ధతల పోలిక అవగాహనకు ఉపయోగమైనది.

కావున వైరుధ్యం విశ్వజనీనం, శాస్త్రీయం.

(బి) వైరుధ్యంలోని ఘర్షణ రూపాలు:

వైరుధ్యంలోని ఘర్షణ రూపాలు ఏమనగా రాపిడి, శక్తి, ఒత్తిడి బలప్రయోగం మొదలైనవిగా చెప్పుకోవచ్చు.

(సి) వైరుధ్యంలోని ఘర్షణ - ఘర్షణ సమృద్ధి మధ్య సంబంధం:-

వైరుధ్యంలోని ఘర్షణ రెండు విరుద్ధాంశాల మార్పుకు కీలకమైనది. ఘర్షణ చలనశీలతకు ప్రేరకం, మార్పుకు మూలంగా అర్థం చేసుకోవాలి. ఘర్షణ ప్రతిఘటనగా గమనించాలి.

ఈ ఘర్షణ రూపాన్ని కావలసినంత స్థాయిలో ఘర్షింపబడటం మూలంగానే విరుద్ధాంశాల మధ్య నూతనమగు తత్వం అభివృద్ధి చెందుతుంది. కావలసినంత ఘర్షణ లేదా ఘర్షణ సమృద్ధి నూతన

స్వభావానికి మార్పు చెందే కీలక ఘట్టం.

పరిమాణాత్మక మార్పు నుండి గుణాత్మక మార్పుగా అభివృద్ధి చెందటం:

వైరుధ్యం లోని విరుద్ధంశాల ఘర్షణ నూతనమగు తత్వంలోనికి మార్పు చెందే ప్రక్రియను పరిమాణాత్మక మార్పు నుండి గుణాత్మక మార్పుగా అభివృద్ధి చెందడంగా, వైరుధ్యంలోని అంతర్గత సూత్రంగా పరిగణించాలి.

పరిమాణాత్మక మార్పు అనగా – కొలతలు, కాలము, లెక్కలు, తూకము, రోజులు, గడియలు మొదలైనవి.

గుణాత్మక మార్పు అనగా – స్వభావం, గుణం, తత్వము మొదలైనవి.

(ఎ) సమానం – అసమానం :

రెండు వస్తువులు మనకు గోచరించే స్థితి. సమాన – అసమాన పరిస్థితిని గమనించ వీలుకలుగుతుంది. ఇది పరిమాణం యొక్క స్వభావాన్ని స్పష్టంగా ఏర్పర్చే సూత్రము.

(బి) రూపము – సారము

1. రూపము — అంతర్గతరూపము / బహిర్గత రూపము

★ అంతర్గత రూపము– కొలత, లెక్కలు – అంతర్గత నిర్మాణం, రేఖా గణితం మొదలైనవి.

★ బహిర్గతరూపం – రంగు, శరీరము, ఆకృతి మొదలైనవి.

2. సారము — లక్షణాలు / తత్వము

★ లక్షణాలు– నడక, తినడం, పడుకోవడం, లెగవడం, ఎగరడం బరువు మొదలైనవి.

★ తత్వం – స్వభావం, ప్రవర్తన, చలనం, వైరుధ్యం, శక్తి మొదలైనవి.

పదార్థం యొక్క చలనంపై బహిర్గత రూపం ఆధారపడి ఉంటుంది.

సారం యొక్క అంతర్గత సంబంధంలో భాగమైన రూపము ఒకానొక స్థితిలో పరిమాణాత్మక మార్పు వ్యక్తీకరణలో లీనమవ్వడం జరుగుతుంది. కావునే అంతర్గత రూపము అనేది గమనించాల్సిన అంశము.

(బి) సంధి స్థితి (లేదా) నోడల్ పాయింట్:

పరిమాణాత్మక మార్పు నుండి గుణాత్మక మార్పుకు అభివృద్ధి చెందే క్రమంలో నోడల్ పాయింట్ స్థితి ముఖ్యమైనదిగా గమనించాలి. నోడల్ పాయింట్ అనగా వివిధ విరుద్ధాంశాలు కలిసే స్థితి అనగా రెండు లేదా మొదలైన అంశాలు మార్పుకు కలిసే స్థితి దీనినే సంధిస్థితి లేదా హెగెలియన్ సంధిస్థితి అంటారు. కావున వివిధ పరిమాణాలు ఒక చోటకు చేరేటువంటి స్థితి నుండి నూతనమగు గుణాత్మక మార్పుకు గురయ్యేటు వంటి పరిస్థితి లేదా గెంతుగా ఏర్పడుతుంది.

(సి) పరిమాణాత్మక మార్పు నుండి గుణాత్మక మార్పులో ఘర్షణ సమృద్ధిప్రాత :

పరిమాణాత్మక మార్పు ఘర్షణ సమృద్ధిని పెంపొందించిన పిమ్మటే గుణాత్మక మార్పుకు చేరువ అవుతుంది. పరిమాణం కావలసినంత

ఘర్షణను అందించడం మూలంగా గుణాత్మక మార్పు అభివృద్ధి చెందుతుంది.


కావున ఘర్షణ సమృద్ధి కీలకాంశముగా పరిగణించాలి. ఈ ఘర్షణ సమృద్ధి పరిమాణ రూపంలో కూడా వ్యక్తమవుతుందని అర్థమవుతుంది.

అభావం - అభావం చెందడం

అభావం అనగా ప్రతి వస్తువులో, అవగాహనలో ధృవీకరణ మరియు నిరాకరణ ఉంటుంది. ఇప్పటి వరకూ ధృవీకరణ అయినది నిరాకరణగా ఉంటూ నూతన ధృవీకరణ ఏర్పడుతుంది. ఈ ధృవీకరణ తిరిగి నిరాకరణగా వ్యక్తమై నూతన ధృవీకరణగా ఉద్భవిస్తుంది. దీనిని అభావం - అభావం చెందడంగా అర్థం చేసుకోవాలి. వైరుధ్యంలో ధృవీకరణ - నిరాకణ అనివార్యం అది కీలకం మార్పుకు భీజం, నూతన తత్వానికి మూలం, గతితార్కిక చారిత్రక భౌతిక వాదానికి ప్రాణం.

చార్ట్ - 11

గతితార్కిక చారిత్రక భౌతిక వాదం



ఈ విధమైనటువంటి తాత్విక పురోగతి మానవుని ఆచరణ నుండే దీర్ఘకాలిక అభివృద్ధిలో భాగంగా సాగుతూ వస్తుంది. ఈ శాస్త్రీయత దృష్ట్యా మానవ సంబంధాలను పరిశీలించి మానవ చరిత్ర యొక్క అంతస్సారాన్ని, దాని అభివృద్ధి, అలాగే నూతనమగు తత్వాన్ని వివరించిన వారు మార్క్స్, ఏంగెల్స్ ఇప్పుడు దీనిని పరిశీలిద్దాం!

చాప్టర్ - 3

1. వానరుణి నుండి మానవునిగా అభివృద్ధి చెందడం:

మానవుడు మొదట వానరుణి నుండి ఉద్భవించాడు. వానరుణి నుండి మానవుడిగా అభివృద్ధి చెందడం అనేది. మనిషి చేతులు, కాళ్ళు, మెదుడు, భాష, గ్రహింపు , జ్ఞాపకశక్తి యొక్క అభివృద్ధి వానరుణి నుండి వేరు చేసిందని గమనించాలి. వీటిమూలం మనిషి 'శ్రమ' అనే కీలక ఆచరణలోకి ప్రవేశించడం

2. శ్రమే మానవుడుని నిర్మించింది:

శ్రమ అనేది మానవుణ్ని పూర్తిగా వానరుడి నుండి దూరం చేసింది. శ్రమ అనేది మనిషి యొక్క కార్యకలాపాలని విస్తృత పరిచింది. తోటి మనుషులతో సంబంధాలను ఏర్పర్చింది. శ్రమ అంటే తన ఆహారం, పంపిణీ వ్యవస్థ నిర్మాణంగా ఉంటూ ఉత్పత్తి సంబంధాలను ఉనికిలో తెచ్చింది. దీనితో పాటు ఉత్పత్తి శక్తులను అభివృద్ధి పరిచింది.

3. ఉత్పత్తి శక్తులు - ఉత్పత్తి సంబంధాలు

ఉత్పత్తి శక్తులు - ఉత్పత్తి సంబంధాలనేవి పరస్పర ఆధార వ్యతిరేక తత్వంతో కూడిన అంశాలు. ఉత్పత్తి సంబంధాలు ఉత్పత్తి శక్తులను మెరుగు పరుస్తాయి. ఉత్పత్తి శక్తులు ఉత్పత్తి సంబంధాలను అభివృద్ధి

పరుస్తాయి.

ఉత్పత్తి శక్తులు అనగా ఉత్పత్తి వనరులు, మానవ శ్రమ నైపుణ్యం. ఉత్పత్తి వనరులు అనగా ఉత్పత్తి లక్ష్యాలు – ఉత్పత్తి పరికరాలు.

ఉత్పత్తి లక్ష్యాలు అనగా భూమి, ఫ్యాక్టరీలు వస్తాయి.

ఉత్పత్తి పరికరాలు అనగా, నాగల్లు, ఎడ్లు, ట్రాక్టర్లు, యంత్రాలు మొదలైనవి వస్తాయి.

ఉత్పత్తిసంబంధాలు అనగా ఉత్పత్తి శక్తులపై యాజమాన్యం, ఉత్పత్తిలో శ్రమ పాత్ర, ఉత్పత్తి యొక్క పంపిణీగా అర్థం చేసుకోవాలి.

చార్ట్ – 12

ఉత్పత్తి సంబంధాలు ——— ఉత్పత్తి శక్తులు

- ఉత్పత్తి సంబంధాలు
  - ఉత్పత్తి శక్తులపై యాజమాన్యం
  - ఉత్పత్తి శ్రమ పాత్ర
  - ఉత్పత్తి పంపిణీ
- ఉత్పత్తి శక్తులు
  - ఉత్పత్తి వనరులు
    - ఉత్పత్తిలక్ష్యాలు
    - ఉత్పత్తి పరికరాలు
  - మానవ శ్రమ నైపుణ్యం

4. పునాది – ఉపరితలం:-

★ ఉపరితలం అనగా రాజ్యం, కళలు, విద్యా, సంస్కృతి, మానవ మేదస్సుతో కూడిన అంశాలు మొదలైనవి. పునాది అనగా పాదార్థిక సంబంధాలు లేదా ఉత్పత్తి సంబంధాలు.

★ మనిషి మెదడు ఆలోచించేది కాబట్టి దానికి తార్కికత,

ప్రతిబింబం, అభిప్రాయం, భ్రాంతి, తెలివితేటలు, ఊహాజనితం అనేవి ఉంటాయి. కాబట్టి పునాది అనే పాదార్థిక లేదా ఉత్పత్తి సంబంధాల నుండే ఉపరితలం అనే అంశం ముందుకు వచ్చింది. అంటే ఉత్పత్తి సంబంధాలనుండే ఉపరితలం పుట్టింది.

★ అస్తవ్యస్తమైన ఉత్పత్తి లేదా పారార్థిక సంభదాలున్నంత వరకూ ఉపరితలం అస్తవ్యస్తంగానే ఏర్పడుతుంది. ఉత్పత్తి సంబంధాల మార్పుతో అనివార్యంగా ఉపరితలం మార్పు, అభివృద్ధి శాస్త్రీయతా ఏర్పడుతుంది.

★ కావున దాని పుట్టుక అభివృద్ధి మనిషి పాదార్థిక సంబంధాల అనుసంధానమైన మేధోపర అభివృద్ధితో కూడి ఉంటుందని అర్థం చేసుకోవాలి. అంతే గాని ఉపరితలం పునాది వేరు వేరని గందరగోళం పడగోడదు ఆ విధమైన గందరగోళం పదార్థం ఆలోచన వేరు వేరు అనే ఊహాజనిత తత్వశాస్త్రానికి దారి తీస్తుంది.

(5) ఉత్పత్తి సంబంధాలు – ఉత్పత్తిశక్తులు – ఉపరితలం మధ్య సంబంధం:

ఉత్పత్తి సంబంధాలు నిరంతరం ఉత్పత్తి శక్తులను అభివృద్ధి పరుస్తాయి. అంతేకాకుండా ఉపరితల అంశాలని మెరుగుపరుస్తాయి. ఎప్పుడైనా ఉత్పత్తి సంబంధాలకు అనుగుణంగా, ఉత్పత్తి శక్తులను నియంత్రించడము వీటికి వత్తాసుగా ఉపరితలం ఉంటుంది.

ఉత్పత్తి శక్తులనేవి నిరంతరం వేగవంతమైన అభివృద్ధికి లోనవుతుంటాయి. ఈ మార్పుకు అనివార్యంగా ఉత్పత్తి సంబంధాలు చేరుకోవాలి. ఈ రకమైన ప్రక్రియలో ఉత్పత్తి సంబంధాలలోని ఉత్పత్తి యాజమాన్యం, శ్రమ ప్రక్రియ మరియూ పంపిణీలలో మార్పు మనుషుల

స్థానాలను నిర్ణయిస్తుంది. దీనితో అనివార్యంగా ఉపరితలం యొక్క అదుపులో స్థాన చలనం, అభివృద్ధి, ప్రయోజన ఫలం మారుతుంటుంది. దీనితో అప్పటి వరకు ఉన్న సాహిత్యం, కళలు, రాజ్యం, విధ్యా, సంస్కృతి మానవ మేదస్సు శాస్త్రీయతకు చేరువ అవుతుంది. మరియు ప్రజలకు దగ్గరవుతుంది.

ఈ రకమైన అంత్య సంబంధాన్ని విడదీసి పరిశీలించడం సరైనది కాదు.

(6) ఉత్పత్తి సంబంధాలు - అదనపు ఉత్పత్తి

ఉత్పత్తి సంబంధాలు - ఉత్పత్తి శక్తుల మధ్య జరిగే ఘర్షణ ప్రక్రియలో అదనపు ఉత్పత్తి అభివృద్ధి చెందింది. మెరుగైన ఉత్పత్తిశక్తులపై ఉత్పత్తి సంబంధాల పనితీరు అదనపు ఉత్పత్తిని అభివృద్ధి పరుస్తూ ఉంటుంది. ఈ అదనపు ఉత్పత్తి అనివార్యంగా ఉత్పత్తి సంబంధాల మార్పుకు దోహదం చేయడానికి కీలకం అవుతుంది. ఈ అదనపు ఉత్పత్తి వివిధ జీవకోటిని, మనిషి వేరొక మనిషిని అదుపు చేయడం, ప్రకృతిని గుప్పిట్లో పెట్టుకోవడం వరకూ అభివృద్ధి పరిచింది. ఈ అదనపు ఉత్పత్తి పై సరైన నియంత్రణే మానవ అభివృద్ధిని మెరుగుపరుస్తుంది.

చాప్టర్ - 4

ఈ రకమైన అంశాలతో మానవ చరిత్రను పరిశీలిద్దాం!

1. ఆదిమ సమాజం :

★ **తెగలు:** మానవ చరిత్ర మొదటగా ఆదిమ సమాజం దశ నుండి అభివృద్ధి చెందింది. ఈ దశలో వివిధ తెగల సమూహాలుగా వ్యవహరిస్తూ ఉండేవారు. వీరు వేటను ప్రధాన వృత్తిగా సాగిస్తుండేవారు. అందకే

వీరికి బరిసెలు, పదునైన రాళ్ళు ఉంటూ వుండేవి. అటు పిమ్మట ఇనుము వాడకం పెరగడం పశుపోషణ, చేపల వేట అభివృద్ధి కావడం, బండి చక్రాలు, పాత్రలు కనుగొనడం జరిగింది. ఈ మొత్తం జీవనానికి నిప్పు ప్రధాన చోదకంగా ఉండటం గమనించాలి. వీరిలో మాతృస్వామ్యం వుండేది. స్త్రీ ఆధిపత్యం ఉండేది. గుంపుగా ఉండటంతో శారీరక సంబంధాలలో అదుపు ఉండేదికాదు. ఈ విధంగా అభివృద్ధి చెందే క్రమంలో తమ వేట పరిసరాలలో తమ తెగ లేదా గుంపు కానటువంటి వారిపై దాడి చేయడం, చంపివేయడం సర్వసామాన్యంగా ఉండేది.

★ గణాలు -పితృస్వామ్యం :

గణ వ్యవస్థ తెగల వ్యవస్థ స్థానే అభివృద్ధి చెందుతూ వచ్చింది. ఈ గణ వ్యవస్థ మాతృస్వామ్యాన్ని పక్కన్న బెట్టి పితృస్వామ్యాన్ని ముందుకు తెచ్చింది. అనగా అప్పటి వరకూ ఉన్న స్త్రీ ఆధిపత్యం పురుషునికి అందింది. ఈ కాలంలో వ్యవసాయం అభివృద్ధి చెందింది. ప్రాథమిక ఉత్పత్తి శక్తులు అభివృద్ధితో మెరుగైన ఉత్పత్తి శక్తుల అభివృద్ధిగా మారడం అనివార్యంగా వ్యవసాయం ముందుకు రావడానికి ఆస్కారం అయింది. వ్యవసాయంతో అదనపు ఉత్పత్తి అభివృద్ధి చెందింది. ఈ అదనపు ఉత్పత్తి దంపతీ వివాహాలను, పంపిణీ వ్యవస్థను, రాజ్య ఆవిర్భావాన్ని సైన్యం, స్వంత ఆస్తి లక్షణాలను ముందుకు తెచ్చింది. అప్పటి వరకూ తమకు ఎదురైన వేరొక తెగలను చంపకుండా వారిని అదుపు చేసి వ్యవసాయానికి, వివిధ పనులకు వాడుకోవడం ప్రారంభమైంది.

గణ వ్యవస్థకి గణ పెద్ద లేదా కొందరు వ్యక్తులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి, మొత్తం గణానికి ఆదేశాలు జారీ చేసే వ్యవస్థ పుట్టు

కొచ్చింది. వేరొక గణాల నుండి దాడికి రక్షణగా, అదనపు ఉత్పత్తి పై అదుపు కై గణపెద్ద లేదా న్యాయనిర్ణేతలు ఆధిపత్యం వహించారు. అదనపు ఉత్పత్తి పరిమాణం చెందే కొద్ది ఉత్పత్తి సంబంధాల గుణం అభివృద్ధి చెందుతూనే ఉంటుంది.

రాజ్యం ఆవిర్భావం : గణాల నుండి రాజ్య ఆవిర్భావం పరిణామం చెందింది. రాజ్యం పరిపాలన, సైన్య వ్యవహారం, ఉద్యోగస్వామ్యం యొక్క విధులను నిర్దేశించేదిగా ఉంటూనే ఆయా కాలాల ఉత్పత్తి శక్తులను ఉత్పత్తి సంబంధాలను రకిస్తూ, శాసనాలను, నియమాలను, చట్టాలను, నీతి సాంప్రదాయాలను అతిక్రమించిన వారిని శిక్షిస్తూ పటిష్టమైన రక్షక కవచంగా వ్యవహరిస్తుంది.

అరిస్టాటిల్ రాజ్యాలను మూడు విధాలుగా విభజించాడు.

★ మోనార్కి లేదా టిరానీ – రాజ్యం కేవలం ఒకరు పరిపాలించేది.

★ అరిస్టోక్రసీ లేదా ఆలిగార్కి – వివిధ పరిపాలకులు పరిపాలించడం.

★ పాలిటీ లేదా డెమోక్రసీ – ప్రజలందరు పరిపాలనకు స్వేచ్ఛ కలిగి ఉండడం.

రాజ్యం ఉత్పత్తి సంబంధాల నుండి ఉద్భవించిన ఉపరితలంలో భాగం. ఉత్పత్తి సంబంధాలు రాజ్యంపై, రాజ్యం ఉత్పత్తి సంబంధాలపై నిరంతరం ప్రభావం చూపుకుంటాయి.

2. బానిస సమాజం : బానిస సమాజం అనేది పూర్తిగా ఆదిమ సమాజం నుండి విడివడి నూతన ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు, ఉపరితలంతో ముందుకు వచ్చింది. ఈ సమాజంలో బానిస, బానిస

యాజమానులు వర్గాలుగా ఉంటూ వచ్చారు. బానిస యాజమానులు, బానిసలను తమ పూర్తి అదుపులో పెట్టుకుని ప్రతీదీ బానిస యజమానులకు చెందిన పిమ్మటే వారికి దక్కనిచ్చేవారు. బానిస యజమానులు ఉత్పత్తి శక్తులను తమ అదుపులో పెట్టుకొని మొత్తం ఉత్పత్తిని శాసించేవారు. బానిస సమాజంలో వ్యవసాయం విస్తృత మవ్వడం, వ్యవసాయానికి ఉపయోగించే పనిముట్లు మెరుగుపడటం, వివిధ రాజ్యాల మధ్య వర్తకం సాగడం జరిగింది. దీని మూలంగా అదనపు ఉత్పత్తి పెరగడం వేగవంతమైనది. దీనితో బానిసలు చదురుమదురు తిరుగుబాట్ల నుండి సంపూర్ణ స్వేచ్ఛపై తిరుగుబాట్లు సైతం జరపడం మనం పరిశీలన చేయవచ్చు. ఇటువంటి తిరుగుబాట్ల వలన బానిసలు సంస్కరణలు పొందుతూ వచ్చారు. ఈ సంస్కరణలను సైతం బానిస యాజమాన్యం కాలరాన్తూ తిరిగి తన పాత స్థానాన్ని పటిష్టపరుచుకోవటంతో బానిస తిరుగుబాట్లు విస్తృతమై బానిస రాజ్యాల స్థాపన కూడా అక్కడ అక్కడా చోటు చేసుకున్నాయి. ఇవి తిరిగి పాత బానిస యజమానుల పద్ధతిలోనే పరిపాలించడం మూలంగా ఇవి కూడా తిరుగుబాటుకు గురైనాయి. ఈ రకమైన స్థితిలో అభివృద్ధి చెందిన ఉత్పత్తి శక్తులకు అనుగుణంగా ఉత్పత్తి సంబంధాలు చలనం చెందాయి. ఇందుకు బానిసల సామాజిక విప్లవాలు కారణభూతమైనాయి.

3. భూస్వామ్య సమాజం:–

భూస్వామ్య సమాజంలో పాలకవర్గీయులు, సామాన్యులు అదే విధంగా భూస్వామి మరియు రైతులు వర్గాలుగా ఉద్భవించారు. ఈ సామాజిక వ్యవస్థలో రైతులు, సామాన్యులు ఎదుర్కొన్న కష్టాలు

వర్ణణాతీతము. రైతులు, సామాన్యులు మొదట పాలకవర్గీయులకు మరియు భూస్వామికి వ్యవసాయం, చేతి వృత్తుల పనులు చూసుకోవాలి. ఐతే తమకు వచ్చిన ఉత్పత్తి పన్ను రూపంలో రైతులు, భూస్వాములకు అందించాలి లేదంటే భూమి లాక్కోబడుతుంది. అంతే కాకుండా భూస్వామి వద్ద వడ్డు అప్పుగా తెచ్చుకోవడం ఈ అప్పుకు వడ్డీలుగా ధాన్యాన్ని సేకరించడం జరుగుతుండేది. ప్రకృతి సహకరించకుండా భూమి ఉత్పత్తి సృష్టించకుండా ఉంటే వడ్డీకి బదులుగా భూమిని లేదా ఉంటున్న ఇళ్ళను స్వాధీనం చేసుకోవడం జరుగుతుండేది. దీనిని పరిరక్షించడానికి భూస్వామి ప్రైవేట్ సైన్యం నిర్వహిస్తుండే వాడు. ఈ కాలంలో వర్తకం తీవ్రరూపం దాల్చింది. విస్తృత మయ్యింది. వివిధ చేతి వృత్తుల కార్ఖాణాలు అభివృద్ధి చెందాయి. వీటి వర్తకం కోసం వివిధ దేశల అన్వేషణ, సంబంధాలు పెరిగాయి. ఈ కాలంలోనే వివిధ నూతన పరికరాలు, ఆవిరియంత్రం ముందుకు వచ్చాయి. ఆ ఆవిరియంత్రంతో ఒక్కసారిగా భారీ పరిశ్రమలు కార్ఖాణాల స్థానే అభివృద్ధి చెందాయి. వర్తకం అవసరానికి రోడ్లు, రవాణాలు ముందుకు వచ్చాయి. ఈ స్థితిలో నిర్మగర్భంగా ఉన్న వ్యాపార వర్గం తమ వ్యాపారానికి అడ్డంకిగా ఉన్న భూస్వామ్య సమాజాన్ని నిర్మూలిస్తేనే ముందుకు సాగుతుందనే నిజాన్ని అర్థం చేసుకున్నారు. దీనితో రైతాంగంతో చేతులు కలిపి బూర్జువా వర్గం తిరుగుబాటు చేసి తన వ్యవస్థను ప్రతిష్టించుకుంది.

4. పెట్టుబడిదారీ సమాజం:

కారల్‌మార్క్స్ పెట్టుబడిదారీ సమాజాన్ని విశ్లేషించిన తీరును పరిశీలిద్దాం.

"బూర్జువా ఆర్థిక శాస్త్రాన్ని నేనీ కింది క్రమంలో విశ్లేషిస్తానం: పెట్టుబడి, భూమి ఆస్తి, వేతన శ్రమ ; రాజ్యం, విదేశీ వర్తకులు, ప్రపంచ మార్కెట్". ——————— **అర్థ శాస్త్ర విమర్శకు చేర్పు - మార్క్స్**

పెట్టుబడిదారీ వ్యవస్థ సముద్రయానం, రోడ్లు రవాణా, ప్రపంచ మార్కెట్ ద్వారా వ్యాపారం విస్తృతమయ్యే కొద్ది అభివృద్ధి చెందుతూనే ఉంది.

ఈ క్రమంలో పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గాన్ని సృష్టించుకుంది. కార్మికవర్గం ఏ ఆస్తి లేనటువంటి వర్గం. పెట్టుబడిదారి యుగంలో ప్రతిది సరుకుగానే చెలామణి అవుతుంది.

సమాజంలోని ఉత్పత్తి శక్తులపై పెట్టుబడిదారీ వర్గానిదే ఆధిపత్యం, ఉత్పత్తి సంబంధాలు పూర్తిగా పెట్టుబడిదారీ వర్గానికి లోబడి ఉంటుంది. రాజ్యం, కళలు, సంస్కృతి, సాహిత్యం ఫ్యూడల్ సమాజంకన్నా మెరుగైనటువంటి స్థానంలో అభివృద్ధి చెందాయి.

కార్మికవర్గం పెట్టుబడిదారీ యుగంలో ప్రాథమికంగా 16-18గంటలు వరకూ శ్రమించేది. దీనికి వ్యతిరేకంగా మొదట యంత్రాలు సృష్టించిన సమస్యగా భావించి కార్మిక వర్గం యంత్రాలను ధ్వంసం చేసింది కాని పోను పోనూ యంత్రాల వల్ల సమస్య పుట్టుకు రాలేదని పెట్టుబడిదారీ యుగం వల్ల వచ్చిందని కార్మిక వర్గం గ్రహించి పెట్టుబడిదారీ వ్యవస్థపై పోరాటం చేయడం ప్రారంభించారు. 8 గంటల పనిదినంపై పోరు సల్పారు. కార్మిక వర్గం తమ శ్రమశక్తిని పెట్టుబడిదారుడికి దార పోస్తారు. పెట్టుబడిదారులు కార్మిక వర్గం యొక్క శ్రమశక్తి కాలాన్ని వేతనం రూపంలో కొన్నుకుంటాడు.

(ఎ) పెట్టుబడిదారీ సమాజం సామ్రాజ్యవాదంగా అభివృద్ధి చెందడం:

పెట్టుబడిదారి వ్యవస్థ యొక్క అత్యున్నత స్థాయి సామ్రాజ్యవాదం అని లెనిన్ సృష్టిపరిచారు. పెట్టుబడి సామ్రాజ్యవాద స్థాయిలో ఫినాన్స్ పెట్టుబడి, గుత్తపెట్టుబడి, సామ్రాజ్యవాద వలస వాదంగా చలామణీ అవుతుంది. దీనితో వలస దేశాలలోని ప్రజలు జాతీయ పోరాటాలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం పోరాడుతారు.

(బి) ప్రపంచయుద్ధాలు: పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రతీ ఐదు లేదా పది సంవత్సరాలకు ప్రపంచ యుద్ధాన్ని చేస్తుంది. ఈ యుద్ధం అప్పటి వరకూ అభివృద్ధి అయిన ఉత్పత్తి శక్తులను, ఉత్పత్తిని నాశనం చేస్తుంది. ఈ విధమైనటువంటి వినాశనం తిరిగి తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడంకోసమని అర్థం చేసుకోవాలి. ఎందుకంటే అభివృద్ధికర ఉత్పత్తి శక్తులు అనివార్యంగా ఉత్పత్తి సంబంధాలలో మార్పుకు దోహదం చేస్తాయి కనుకనే వాటిని వినాశనం చేస్తుంది.

5. సోషలిస్టు సమాజం:

సోషలిస్టు సమాజం అనగా కార్మిక వర్గం పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి, నిర్మించుకునే సమాజం. ఈ సమాజంలో ఉత్పత్తి శక్తులను జాతీయం చేస్తారు. ఉత్పత్తి సంబంధాలను పూర్తిగా కార్మికవర్గం అదుపుచేస్తుంది. ఉత్పత్తి పంపిణీ శక్తికి తగ్గ పనిని, పనికి దగ్గ ప్రతిఫలంగా ఉంటుంది. కార్మికవర్గం రాజ్యాన్ని అదుపుచేస్తుంది. కళలు, సాహిత్యం, శాస్త్రీయ అవగాహనను పెంచుతుంది. కార్మికవర్గం ఫ్యాక్టరీలను జాతీయం చేస్తుంది. భూములను స్వాధీనం చేసుకుని జాతీయం చేస్తుంది. మేధా

సంబంధాలను శ్రమ సంబంధాలను విడివిడిగా కాకుండా ఒకదానికొకటి ఆధారపడేటువంటి ప్రక్రియను ముందుకు తీసుకువస్తుంది.

(ఎ) సోషల్ సామ్రాజ్యవాదం ఉనికిలో ఉంటుందా?

వాస్తవానికి రష్యన్ సోవియట్ సోషలిస్టు వ్యవస్థను సోషల్ సామ్రాజ్యవాదంగా ప్రచారం చేయడం మనం వింటూనే వున్నాం కానీ సోషల్ సామ్రాజ్య వాదం ఉనికిలో లేదు. ఎప్పుడైతే సోషలిస్టు సూత్రాలను పక్కన పెట్టి సామ్రాజ్యవాద కాంక్షను ముందుకు తీసుకువస్తున్న సందర్భంలో, అనివార్యంగా అది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క పునర్జీవనం అని అలాగే పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశలో ఉన్నదని గమనించాలి. దీనికి కారణం సోషలిస్టు రష్యాలో అవలంభించిన ఆర్థిక కారణాలే. సోషలిస్టు రష్యా తన ఆర్థిక సంబంధాలలో పెట్టుబడిదారీ సంబంధాల పునర్జీవనంకు తగ్గట్లు, నడుచుకోవడమే అది సామ్రాజ్యవాద దేశంగా అవతరించడానికి మూలం. అంతేకాని సోషల్ సామ్రాజ్యవాదమనే తప్పుడు సైద్ధాంతీకరణ మార్క్సిజానికి వ్యతిరేకం.

(బి) నూతన ప్రజాస్వామిక విప్లవం:

నూతన ప్రజాస్వామిక విప్లవం సోషలిస్టు విప్లవంలో భాగం. బూర్జువా వర్గం ఫ్యూడల్ సమాజానికి వ్యతిరేకంగా పోరాడకుండా సామ్రాజ్యవాదంతో, భూస్వామ్య వర్గంతో మిలాఖాతై రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని తన అదుపులో పెట్టుకుని అర్థవలస అర్థ భూస్వామ్య వ్యవస్థగా చలామణీ అవుతుంది. ఈ సందర్భంలో కార్మికవర్గం రైతాంగాన్ని సమీకరించి బూర్జువా వర్గం నిర్వహించని బూర్జువా విప్లవాన్ని నిర్వహిస్తూ సోషలిస్టు విప్లవానికి బాటను సమకూరుస్తుంది. ఈ విప్లవం ఎంత మాత్రం

బూర్జువా విప్లవం కాదు. ఇది కార్మికవర్గ నాయకత్వం కింద నడుస్తుంది. కాబట్టి నూతన ప్రజాస్వామిక విప్లవమవుతుంది.

(సి)సాంస్కృతిక విప్లవం:-

సాంస్కృతిక విప్లవం కూడా సోషలిస్టు విప్లవంలో భాగమే. సాంస్కృతిక విప్లవం అనేది సోషలిస్టు, నూతన ప్రజాస్వామిక విప్లవాలు నిర్వచించిన దేశాలలో అవసరమైన ఆయుధం. ఈ సాంస్కృతిక విప్లవం అనేది ఇంకా ఉన్న వర్గ శత్రువులను నిర్మూలించడానికి, ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్పులో ప్రజల పాత్రను మరింత మెరుగుపరచడంకై ఉపయోగపడే విప్లవం. ఈ విప్లవంతో కమ్యూనిస్టు సమాజంలోకి అడుగు పెట్టడానికి మెట్టులా ఉంటుంది. ఈ సాంస్కృతిక విప్లవం శాస్త్రీయ అధ్యాయణాలను మెరుగుపరుస్తుంది. ఈ సూత్రం పై ఆధారపడి పరిశ్రమలు, వ్యవసాయం, విద్య, రాజ్యం, సాహిత్యం, కళలు మరింత శాస్త్రీయానికి గురి అవుతాయి.

6. కమ్యూనిస్టు సమాజం:-

కమ్యూనిస్టు సమాజం అనేది పూర్తిగా మానవులందరూ సమానంగా ఉండే సమాజం. ఒకరు ఇంకొకర్ని దోపిడీ చేయనటువంటి సమాజం. ఈ సమాజంలో ఉత్పత్తి శక్తులు ప్రజలందరి ఆధిపత్యంలో ఉంటుంది. అదేవిధంగా అవసరానికి తగ్గ పని, అవసరానికి తగ్గ ప్రతిఫలం ప్రజలు పొందుతారు. ఈ సమాజంలో ప్రతి మనిషీ సమానంగా, భాద్యతాయుతంగా వ్యవహరిస్తారు. ఈ సమాజంలో రాజ్యం యొక్క అవసరం ఉండదు.

స్వేచ్ఛాయుత ఎన్నిక, స్వేచ్ఛాయుత జీవనం, సమిష్టిపర జీవనం,

సమిష్టి పర బాధ్యత, సమిష్టిపర ఐక్యతతో సమాజం వర్థిల్లుతుంది. దీనితో మానవ మేధస్సు ప్రకృతిని సరైన రీతిలో అర్థం చేసుకోవడం జరుగుతుంది. మానవ దోపిడీ అంతమౌతుంది. దోపిడీ రహిత మానవడు జన్మిస్తాడు.

ముగింపు: మార్క్సిస్టు తత్వశాస్త్ర అధ్యాయనం కేవలం తెలుసుకోవటం కొరకు మాత్రమే కాదు అది వాస్తవికత ఈనాటి ఆవశ్యకత. కావున ఈనాడు మార్క్సిస్టు తత్వశాస్త్రం ఆచరణ ప్రాధాన్యం. మార్క్సిస్టు తత్వశాస్త్రంను విడివిడి విభాగాలుగా విభజించి గందరగోళపరచడం పెద్ద తప్పు. అది ఒక సమాహారం, విడదీయలేని తార్కిక అంతస్సంబంధం. కావున మార్క్సిస్టు తత్వశాస్త్రం యాంత్రికంగా అర్థం చేసుకునే వారికి పూర్తి వ్యతిరేకంగా పోరాడుతుంది. అది ఆచరణ నుండి నిజాన్ని బహిరంగ పరుస్తుంది. మార్క్సిజం యొక్క ప్రధాన ఉద్దేశం శాస్త్రీయతను మరింత మెరుగుపరుచుకోవడం, ఈ శాస్త్రీయత ఆచరణ ప్రాధాన్యంతో కూడి ఉండటం.

పెట్టుబడి దారీ యుగం పుట్టుకలో ఉన్న కార్మిక వర్గ అపరిపక్వత కలిగిన స్వభావం కలది కాదు ఈనాటి కార్మిక వర్గం. అది రష్యన్, చైనా, వియత్నం, తూర్పుయూరప్, క్యూబా, లాటిన్ అమెరికా, ఆసియా , ఆఫ్రికా దేశాల విప్లవాల అనుభవాలను మరింత పదును పెట్టిన స్వభావం కలది కాబట్టి, పెట్టుబడిదారీ యుగం ప్రతీ పది సంవత్సరాలకు ఉత్పత్తిశక్తులను, ఉత్పత్తిని నాశనం చేయడం వరకే పరిమితం అవ్వదు. అది ఈ సంపదకు సృష్టి కర్తలయిన కార్మికవర్గాన్ని నాశనం చేస్తుంది. అప్పుడు మాత్రమే ఇక దాని మనుగడ వీలవుతుంది. కానీ కార్మిక వర్గం ఈ ప్రపంచయుద్ధాన్ని ఆదిలోనే అంతం చేసే స్వభావం కలిగి ఉండటంతో ప్రపంచ విప్లవం విజయం వైపుకు అడుగులు వేస్తుంది.

ఈ గురుతుర కర్తవ్యం కార్మిక వర్గానికి ఉంది కాబట్టి మార్క్సిస్టు తత్వశాస్త్ర అధ్యాయనం తప్పనిసరి దానికి అనుగుణంగా ఆచరణ తప్పనిసరి!